
ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 17 | బుధవారం 15 అక్టోబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## నాడు మైక్రోసాఫ్ట్ నేడు గూగుల్

- సాంకేతికత ఆవిష్కరణల్లో ముందంజ
- నాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్
- నేడు విశాఖకు గూగుల్
- హార్డ్‌వర్క్ కాదు స్మార్ట్ వర్క్ మా నినాదం
- భారత్ ఏఐ శక్తిలో సీఎం




ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏపి సిఎం చంద్రబాబు

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 :**

**ఐటీ** దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యంమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్ లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని, ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్య మైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని

మిగతా 2లో

జోగిపై కల్తీ మద్యం నేరం మోపేందుకు

## చంద్రం వారి దమామా కథ


### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సెటైర్లు

**తాడేపల్లి, అక్టోబర్ 14 :**

**నకిలీ** మద్యం కేసులో జోగి రమేష్ సూత్రధారి అంటూ చంద్రం వారి చందమామ కథ ప్రారంభమైందనీ, నేరం నుంచి తప్పించుకోవడానికి ఇలాంటి తప్పుడు కథలు అల్లడం చంద్రబాబుకు మామూలేనని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సెటైర్లు వేశారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం దొరకగానే జోగి రమేష్ వెళ్లి ఇది నారావారి సారా అని మాట్లాడారు. దీంతో అతనిపై కక్ష కట్టి ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేశారన్నారు.జోగి రమేష్ ఉన్నట్టు జనార్థన్రావుతో చందమామ కథ అల్లించారని ఎద్దేవా చేశారు..



మిగతా 2లో



## కమ్స్ టు ఏపి

### ఎక్స్ వేదికగా చంద్రబాబు ఆసక్తికర పోస్టు

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 :**

**ఏపీ** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మిడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ అందరినీ ఆకర్శిస్తోంది. ఓకే గూగుల్..సింక్రనైజ్ ఫర్ వికసిత్ భారత్ అంటూ సీఎం ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇక్కడ 'ఓకె గూగుల్' అనేది గూగుల్ అసిస్టెంట్ ను ప్రారంభించే వాయిస్ యాక్టివేటెడ్ ట్రిగ్గర్. దీన్ని వాడి సీఎం చంద్రబాబు నాయుడు పెట్టిన పోస్ట్ అందరిని ఆకట్టుకుంటోంది. అలానే 'గూగుల్ కమ్స్ టు ఏపీ'హ్యాష్ ట్యాగ్‌తో చేసిన పోస్టులో ఆయన పలువురు ప్రముఖులకు ట్యాగ్ చేశారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఏపీ సర్కార్ గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకుంది.




మిగతా 2లో

## ఏఐ దేశంలో మొదటి సిటీగా విశాఖ

### విప్లవాత్మక మార్పులకు ఇదొక శుభశూచిక
### ఇది విజనరీ లీడర్ చంద్రబాబు దూరదృష్టి
### ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్



**అమరావతి, అక్టోబర్ 14 :**

**దేశం**లోని మొదటి ఎఐ సిటీగా విశాఖ మారబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. సిటీ ఆఫ్ డెస్టినీ నుంచి వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక అడుగు పడిందన్నారు.. ఈ ప్రాజెక్ట్ అందరకీ ఉపయోగపడుతుంది. యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, వ్యాపారవేత్తలు, మహిళలు, విద్యార్థుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఢిల్లీ వేదికగా ఏపీ ప్రభుత్వం.. గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఏపీ మంత్రి నారా లోకేష్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సహా పలువురు గూగుల్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఇక, విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌పై ఎక్స్‌లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఎఐ డేటా సెంటర్‌తో విశాఖకుప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం ప్రధానప్రేరణగా

మిగతా 2లో

## విశాఖలో గూగుల్ సెంటర్

## వికసిత భారత్

### లక్ష్యాలకు తార్కాణం

- డిజిటల్ ఎకానమీకి మరింత ఊపు
- గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత్ స్థానం మరింత సుస్థిరం
- ఏఐ హబ్ ఒక కీలక మైలురాయి
- ఏఐ విప్లవంలో భాగస్వామ్యం కావడం గర్వంగా వుంది
- సుందర్ పిచాయ్‌కు ప్రధాని మోడీ అభినందనలు



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 :**

విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు

మిగతా 2లో

## అడ్డగోలు బుకాయింపులు

### తప్పులు మీద తప్పులు చేస్తూ బరితెగిస్తున్న ముఖ్యమంత్రి
### సజ్జల రామక్రిష్ణారెడ్డి ధ్వజం

**తాడేపల్లి, అక్టోబర్ 14 :**

నకిలీ మద్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డగోలుగా బరితెగించి వ్యవహరిస్తున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు తప్పులు మీద తప్పులు చేస్తూ కూడా అడ్డగోలుగా బుకాయిస్తున్నారని విమర్శించారు.



మిగతా 2లో

## మండిపల్లి సమీక్ష



**అమరావతి, అక్టోబర్ 14**

**ప్రధాని** మోదీ పర్యటన ఏర్పాట్లపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుపై మోదీని ఆయన అభినందించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న జీఎస్టీ నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. ఈ నెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆర్టీసీ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. ప్రధాని పర్యటన దృష్ట్యా 3,500 బస్సులు సిద్ధం చేయాలని నిర్ణయించారు. కర్నూలు జిల్లా నన్నూరులో నిర్వహించనున్న సభకోసం 3,070 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీశైలం పర్యటన కోసం అదనంగా 150 బస్సులు సిద్ధం చేయనున్నారు. పోలీసులు, భద్రతా సిబ్బంది రవాణా కోసం 80 బస్సులు కేటాయించారు.

## ఏపీని నిరోధించండి

### బనకచర్లపై మరోమారు కేంద్రానికి లేఖ రాసిన తెలంగాణ ప్రభుత్వం


**హైదరాబాద్, అక్టోబర్ 14 :**

పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో గుర్తు చేశారు. డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే, నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం - బనకచర్ల విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా నిలువరించాలని కోరారు. టెండర్, భూసేకరణ విషయంలో ముందుకెళ్లకుండా చూడాలని కోరారు.

# నాడు మైక్రోసాఫ్ట్... నేడు గూగుల్

(మొదటి పేజి (తరువాయి)

మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు




ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్

వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

# చంద్రబాబువి అడ్డగోలు బుకాయింపులు

(మొదటి పేజి (తరువాయి)

మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శులతో సజ్జల సమావేశమయ్యారు. 'భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి మద్యం అసలుదా.. నకిలీదా అని తెలుసుకునేలా యాప్ పెట్టలేదు. చంద్రబాబు యాప్ పెట్టారంటే నకిలీ మద్యం ఉన్నట్లే కదా..?, చంద్రబాబు తప్పుల మీద తప్పులు చేస్తూ కూడా అడ్డంగా బుకాయిస్తున్నారు. సడెన్గా ఒకడు ఆఫ్రికానుంచి వస్తాడు, అతనికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతారు. అతని వీడియో బయటికి వస్తుంది, జోగి రమేష్ పేరు చెబుతాడు.. అతను చెప్పినందుకే చేశానంటాడు, నకిలీ మద్యం కేసులో చంద్రబాబు అడ్డం దొరికారు. ఆ భయంతో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాప్లు ఉన్నాయని చంద్రబాబే ఒప్పుకున్నారు.. కల్తీ మద్యాన్ని అసలు మద్యంలా చూపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టాం.. ఆ దుకాణాలకు వచ్చిన మద్యం ఏ డిస్టిలరీ నుంచి వచ్చిందో తెలుసేలా చేశాం. దాని అమ్మకం జరిగితేనే డిస్టిలరీకి డబ్బులు వెళ్ళే విధంగా క్యూఆర్ కోడ్ పెట్టాం. పక్కాగా పకడ్బందీగా లిక్కర్ సేల్స్ జరిగాయి. టీడీపీ ప్రభుత్వం కల్తీ మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారు. 24 గంటలు బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్లు పెట్టి నకిలీ మద్యం ఏరులై పారిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవాలి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. ఎన్ని కష్టాలు ఎదురైనా ఉవ్వెత్తున ఎగిసి పడి మనం పోరాటాలు చేస్తున్నాం.చంద్రబాబు గ్యాంగ్ బరితెగించి అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలి. పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం అయ్యేలా యాప్ను కూడా సిద్ధం చేశాం.. డేటా ప్రొఫైలింగ్ జరుగుతుంది. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా పూర్తిస్థాయిలో సిద్దంగా ఉండాలి. పార్టీ కమిటీలు, సంస్థాగత నిర్మాణం విషయంలో పుంగనూరు, మడకశిర నియోజకవర్గాలను మోడల్ గా తీసుకుని ముందుకెళ్ళాలి. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహిస్తే నష్టమని చంద్రబాబు అంటున్నారు పీపీపీలో మెడికల్ కాలేజీలు



మంచిదని చెబుతున్నాడు.. ఇంతకంటే దారుణం ఇంకేమైనా ఉంటుందా?' అని సజ్జల ప్రశ్నించారు.


# సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న బంగారం

## సంపన్నులకు కలవరపెడుతున్న ధరలు.. లక్షా ముప్పైవేలు దాటిన తులం ధర

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 :**

సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం సంపన్నులను కలవర పెడుతున్న ధరలు లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర హైదరాబాద్,అక్టోబర్ 14(ఆర్ఎన్ఎ): సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం.

అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ





విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

.......................................................

# శుభ్‌మన్‌గిల్ కెప్టెన్సీలో తొలివిజయం

## ఏడు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై భారత్ విక్టరీ..2-0తో తొలి సిరీస్ సొంతం

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 14 :**

శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా తొలి టెస్ట్ సిరీస్ నెగ్గింది. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, పర్యాటక జట్టు విండీస్‌ను ఫాలో-ఆన్ ఆడించింది. తొలి టెస్టులో ఎదురైన సీన్ దాదాపు రిపీట్ అయింది. అయితే, వెస్టిండీస్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్ లో తమ పోరాటాన్ని చూపారు. ఈసారి చాలా ధైర్యంగా, నిలకడగా భారత బౌలర్లను ఎదుర్కొన్న తీరు అమోఘం. అయితే భారత్ ఛేదించడానికి 121 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇచ్చింది విండీస్ జట్టు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టపోయి 63 పరుగులు చేసింది. ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలినా, భారత్ సునాయాసంగా విజయం సాధించింది.కేఎల్ రాహుల్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. కీలక సమయాల్లో నిలకడగా బ్యాటింగ్ చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ (100 పరుగులు) సాధించాడు. ఇప్పుడు రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన స్కోర్‌ను ఛేజింగ్ చేసే క్రమంలో హాఫ్ సెంచరీ చేశాడు. 58 పరుగులతో మ్యాచ్ ముగించాడు. నిన్న మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ త్వరగా అవుట్ అయిన తర్వాత పరిస్థితులను చక్కదిద్దాడు. తాజా ఇన్నింగ్స్ తో టెస్ట్ ఫార్మాట్‌లో రాహుల్ ఖాతాలో 20 అర్ధ సెంచరీలు, 11 సెంచరీలు ఉన్నాయి. సాయి సుదర్శన్ 76 బంతుల్లో 39 పరుగులు చేసి ఔటయ్యాడు. రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లోనూ 87 పరుగులతో రాణించాడు. ఫీల్డింగ్ లోనూ మెరిశాడు. మొదటి టెస్ట్‌లో 50 పరుగులు, ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 129 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి కేవలం 13 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ విజయానికి కావాల్సిన పరుగులు చేశారు.విండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఎపెనర్ యశస్వి జైస్వాల్ 219 పరుగులతో సిరీస్‌ను టాప్ స్కోరర్‌గా ముగించాడు. రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను చేసిన 175 పరుగులు సిరీస్ లో అత్యుత్తమ స్కోరు. జైస్వాల్ తర్వాత కేఎల్ రాహుల్ (196



పరుగులు), శుభ్‌మన్ గిల్ (192) ఉన్నారు. వికెట్లలోనూ భారత బౌలర్లు ఆధిపత్యం చెలాయించారు. లెఫ్టార్మ్ స్పిన్నర్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ 12 వికెట్లతో అగ్ర స్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో ఉన్న మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా వరుసగా 10, 8 వికెట్లు తీశారు. భారత్ తొలి ఇన్నింగ్స్ 518/5 వద్ద డిక్లేర్ జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129 నాటౌట్), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43)రాణించారు. కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా







(3/46)భారత్ రెండో ఇన్నింగ్స్ 124/3వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : 248 ఆలౌట్‌రెండో ఇన్నింగ్స్: 390 ఆలౌట్‌కాంప్‌బెల్ (115), షై హొప్ (103), జస్టి

# చంద్రం వారి చందమామ కథ

(మొదటి పేజి (తరువాయి)

అందుకే ఎప్పటికీ చంద్రబాబుకు మంచి బుద్ధిరాదని అర్థమైందని వ్యాఖ్యానించారు. నకిలీ మద్యం కేసును సీబిఐకి అప్పగించాలి. చంద్రబాబుకు మంచి బుద్ధి ఎప్పటికీ రాదని అర్థమైంది. లైడిటెక్టర్ పరీక్షకు జోగి రమేష్ సిద్ధమని సవాల్ చేసినా స్పందన లేదు. రెండున్నర నెలల నుండి నకిలీ మద్యం తయారు చేస్తున్నట్టు ఎక్సైజ్ అధికారులే చెప్పారు. కానీ రెండు మూడేళ్ళుగా తయారవుతున్నట్టు చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. ఈ ప్రభుత్వం మీద మా వాళ్లు ఒక్క పోస్టు పెడితేనే కేసులు పెడుతున్నారు. ఒక్క ఫ్లెక్సీ కట్టాలన్నా బెదిరిస్తున్నారు. అలాంటిది మా వాళ్లు ఏకంగా నకిలీ మద్యం కుటీర పరిశ్రమను పెట్టగలరా?నకిలీ మద్యం వెనుక ప్రభుత్వ పెద్దలే ఉన్నారు. అందుకే కేసు విచారణ సక్రమంగా జరగడం లేదు. ఆ కేసును మిగతా పార్టీల మీదకే రుద్దుతే టీడీపీకే నష్టం. మా హయాంలో 30 వేల మంది చనిపోయారని ఆరోపించారు. దానికి తగిన ఆధారాలు, పోస్టుమార్టం రిపోర్టులు చూపించగలరా?. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీబిఐతో విచారణ జరపాల్సిందే. ఇంత పెద్ద ఎత్తున నకిలీ మద్యం దొరికితే పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు?. ఆయన బయటకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదు?. చంద్రబాబు చేసేది బురద చల్లుడు రాజకీయమే. కట్టుకథలతో ఎన్టీఆర్కే వెన్నుపోటు పొడిశారు.కస్టడిలో ఉన్న జనార్ధన్ వీడియో ఎలా బయటకు వచ్చింది?. ఎవరు రికార్డు చేశారు?. సిట్ విచారణ చేస్తుందా? వీడియో లీకులు ఇస్తుందా?. ఎంపీ మిథున్రెడ్డితోపాటు కీలక నేతల మీద వేధింపులు ఊహించిందే. ఒక్కొక్కరి మీద పది కేసులైనా పెడతారు. అన్నిటినీ ఎదుర్కోవటానికి మేము సిద్దంగానే ఉన్నాం'అని స్పష్టం చేశారు.

# గూగుల్ కమ్స్ టు ఏపీ

(మొదటి పేజి (తరువాయి)



ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలోని తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో ఓ ముఖ్య కార్యక్రమం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులతో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా ఫసిఫిక్ విభాగం అధ్యక్షుడు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు. విశాఖలో రూ.87,520 కోట్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయనుంది. ఒక గిగా వాట్ కెపాసిటీతో ఏఐ డేటా సెంటర్ ర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ డేటా సెంటర్ వైద్యారోగ్యం, విద్య, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో సేవలు అందించనుంది.

# వికసిత భారత్ లక్ష్యాలకు ..

(మొదటి పేజి (తరువాయి)

అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# దేశంలోనే మొదటి ఏఐ సిటీగా విశాఖ

(మొదటి పేజి (తరువాయి)

పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. విశాఖలో ఎఐ డేటా సెంటర్ సాధన సీఎం చంద్రబాబు నాలుగు దశాబ్దాల విజనరీ లీడర్‌షిప్‌కు నిదర్శనంగా అభివర్ణించిన ఆయన.. ఎఐ టెక్నాలజీతో ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్న లక్ష్యం.. ప్రభుత్వం మాత్రమే కాదు, ఈ కొత్త ప్రగతి యుగానికి అందరం అవసరం అన్నారు. యువత కొత్త ఆవిష్కరణలు చేయాలి, విద్యావేత్తలు పరిశోధనలో ముందుండాలి.. పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలి, పరిశ్రమలు విస్తరణకు ముందుకు రావాలి. భవిష్యత్ భారత నిర్మాణంలో విశాఖ కీలక కేంద్రంగా అవతరించనుంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ చారిత్రాత్మక భాగస్వామ్యం అవుతుంది.. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధప్రదేశ్, దేశం డిజిటల్ రంగంలో కొత్త దిశగా అడుగుపెట్టనుంది అన్నారు పవన్ కల్యాణ్.. వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబోతున్న డేటా సెంటర్ ప్రాజెక్ట్ ఇది.. యువతకు ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్స్‌లో కొత్త అవకాశాలు వస్తాయి.. డిజిటల్ యుగంలో భారత స్థాయిని గ్లోబల్ లీడర్‌గా బలోపేతం చేసే ప్రాజెక్ట్ ఇది.. దీనిని సహకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారా లోకేష్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# శ్రీవారికి పుష్ప యాగం



శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

# చీపురు చేతపట్టి, చెత్త ఊడ్చి..

## విజయనగర్ కాలనీలో పారిశుద్ధ్యం చర్యలు.. మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ..

**తాడిపత్రి, అక్టోబర్ 14:**

పట్టణంలోని విజయనగర్ కాలనీలో మున్సిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి చీపురు చేతపట్టి చెత్త ఊడ్చారు. విజయ నగర్ కాలనీలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పర్యటించారు. విజయనగర్ కాలనీలో చెత్త సేకరణను ఆయన స్వయంగా గమనించారు. రోడ్డుపై చెత్త పేరుకొని ఉండటాన్ని గమనించి చీపురుకట్ట చేత పట్టుకొని చెత్త ఊడ్చి శుభ్రం



రోడ్డుపై చెత్త ఊడుస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



రోడ్డుపై చెత్త ఊడుస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

చేయడానికి నడుం బిగించారు. దాంతో కాలనీలోని మహిళలు ముందుకు వచ్చి చెత్త ఊడ్చి శుభ్రం చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాడిపత్రి పట్టణాన్ని చెత్త రహితంగా పట్టణంగా మార్చేందుకు సహకరించాలని కోరారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

## అభివృద్ధి దిశగా బెళుగుప్ప ఎస్‌బిఐ బ్రాంచ్.. సైబర్ మోసాలపై జాగ్రత్త... ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం..

**బెళుగుప్ప, అక్టోబర్ 14:**

బెళుగుప్ప ఎస్‌బిఐ బ్రాంచ్ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యమని బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం బెళుగుప్ప ఎస్‌బిఐ బ్రాంచ్‌లో బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్యాంకు ఖాతాదారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఖాతాదారుల సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బెళుగుప్ప లో 2014లో ఎస్బిహెచ్ బ్యాంక్ తో ప్రారంభమై, తరువాత ఎస్బిఐ గా మారి నేడు సుమారు 9800 మంది ఖాతాదారులతో కోట్లాది రూపాయలతో డిపాజిట్లు, వివిధ రకాల ఋణాలను అందిస్తూ ఖాతాదారులకు సేవలను అందిస్తున్నామన్నారు. బ్యాంకుకు వచ్చిన ప్రతి ఖాతాదారుడికి తమకు కావలసిన సేవలను అందిస్తూ సంతృప్తిని పరుస్తున్నామన్నారు. ఖాతాదారులకు సేవలతో పాటు ప్రస్తుత సమాజంలో





ఖాతాదారుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌బిఐ బాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం



సమావేశానికి హాజరైన ఖాతాదారులు

కొంతమంది సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలను టార్గెట్ చేస్తూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, అటువంటి విషయాల పైన కూడా ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరైనా తమ బ్యాంక్ ఖాతా నుంచి తమకు తెలియకుండా నగదు డ్రా అయినట్లు తెలిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి, సమీపంలోని బ్యాంకు వెళ్లి జరిగిన మోసాన్ని గురించి బ్యాంక్ అధికారులకు తెలియజేయాలన్నారు. అలాగే ముఖ్యంగా ఖాతాదారులు వాడుతున్న మొబైల్ ఫోన్లను పిల్లలకు ఇవ్వకుండా, ఎటువంటి లింకుల పైన క్లిక్ చేయరాదన్నారు. మీ ఖాతాకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత బ్రాంచ్ దగ్గరకు వెళ్లి అధికారులను కలిసి పరిష్కరించుకోవాలన్నారు. అలాగే ఎస్బిఐ బ్యాంకులలో సంవత్సరానికి 2,000 ప్రీమియం తో 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పొందవచ్చునన్నారు. అలాగే బ్యాంకు డిపాజిట్లు చేసే ఖాతాదారులకు ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ కు 7.2 శాతం వడ్డీ చెల్లిస్తామన్నారు. తదితర విషయాలను ఖాతాదారులతో చర్చించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం తో పాటు ఎస్ డబ్ల్యు ఓ సురేష్, అకౌంటెంట్ ఆదినారాయణ, క్యాషియర్ ఎర్రిస్వామి, మెసెంజర్ మహేష్, ఖాతాదారులు పాల్గొన్నారు.



# 15వ ఆర్థిక సంఘం నిధులతో మౌళిక సదుపాయాలు

## మున్సిపల్ చైర్‌పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

**తాడిపత్రి, అక్టోబర్ 14:**

పట్టణంలోని సంజీవనగర్, విజయనగర కాలనీ, టైలర్స్ కాలనీ, జయనగర్ కాలనీ, సీపీఐ కాలనీలలో రోడ్లు, అండర్ డ్రైనేజీ, సాగునీటి పైప్ లైన్లతో పాటు మౌలిక సదుపాయాలు చేపడతామని మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పట్టణానికి 15వ ఆర్థిక సంఘం క్రింద దాదాపు 7 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, ఆనిధులతోదాదాపు 40 పనులు చేపట్టనున్నామని తెలిపారు. ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబోయే పనులను మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. విజయనగర కాలనీలో ఎక్కడెక్కడ కొత్త రోడ్లు, పైప్ లైన్ పనులు చేపట్టాలని తదితర వాటిని మున్సిపాలిటీ, సచివాలయ సిబ్బంది, కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డితో కలిసి పరిశీలించారు.

# ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల విరాళం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 14 :**

ఎస్ఎస్‌బిన్ విద్యాసంస్థల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ. 12 లక్షలు విరాళం అందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నిధులతో స్కాలర్‌షిప్‌లు అందజేయాలని యాజమాన్యానికి సూచించారు. రామప్ప ధర్మపత్ని రంగమ్మ సంతానం 9 మంది శ్రీ సాయిబాబా విద్యాసంస్థలలో చదివారు. తమ జీవనయానంలో ప్రముఖ పాత్ర వహించిన విద్యాలయాన్ని మరువకుండా అభివృద్ధిలో తాము భాగస్వామం కావాలనే అభిలాషతో 2025 జనవరిలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని, సంస్థ అభివృద్ధికి తప్పకుండా సహాయం చేస్తామని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో పూర్వవిద్యార్థులైన దివంగత బాబా ప్రసాద్, భారతి, రాజగోపాల్, రాధాకృష్ణ, వెంకటేష్ చౌదరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన జయశీల రావు 10 లక్షల రూపాయలు, విజయ రాఘవన్ లక్ష రూపాయలు, భాగ్యలక్ష్మి లక్ష రూపాయలు కలిపి మొత్తం 12 లక్షల రూపాయలను బ్యాంకు చెక్కుల రూపంలో శ్రీ అనంతపూర్ డిస్ట్రిక్ట్ నేషనల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులకు అందజేశారు. ఈ మొత్తాన్ని ఫిక్స్ డిపాజిట్ చేసి దానిమీద వచ్చే వడ్డీని మెరిటోరియస్ స్కాలర్‌షిప్ క్రింద 10వ తరగతి, ఇంటర్ మరియు డిగ్రీ లలో అత్యున్నత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందచేయవసిందిగా నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు వారికి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సరిత మరియు అధ్యాపకులు మురళి మోహన్ రెడ్డి, నాగేంద్ర వర ప్రసాద్, మహేష్, లోకేష్ పాల్గొన్నారు.



కళాశాల యాజమాన్యానికి చెక్కు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

# నిప్పురవ్వలు పడి మొక్కజొన్న పంట దగ్ధం

## డ్రిప్ వైర్లు కాలి 3 లక్షల నష్టం..

**బెళుగుప్ప, అక్టోబర్ 14:**

బెళుగుప్ప మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు హనుమక్క కు చెందిన మొక్కజొన్న తోటలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుండి విద్యుత్ రవ్వలు ఎగిరిపడి అగ్నికి ఆహుతై సుమారు రెండు ఎకరాల్లో పంటతోపాటు డ్రిప్ వైర్లు కాలి బూడిద అయ్యాయి. నక్కలపల్లి గ్రామానికి



నిప్పురవ్వలు పడి అగ్నికి ఆహుతైన డ్రిప్ వైర్లు



నిప్పురవ్వలు పడి అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

చెందిన హనుమక్క మహిళారైతు కు చెందిన మూడు ఎకరాల తోటలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడం వలన ట్రాన్స్ఫార్మర్ నుంచి నిప్పురవ్వలు ఎగిరిపడి గాలులకు సుమారు రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంట పై పడి పంటతోపాటు, డ్రిప్ వైర్లు మంటల్లో కాలి బూడిద అయ్యాయని, దీంతో సుమారు మూడు లక్షల రూపాయల నష్టం జరిగినట్లు బాధితులు పేర్కొన్నారు. వి ఏ ఏ అనిల్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి నివేదికలను తయారు చేసి అధికారులకు పంపారు.

# 16న యాడికి మండల సాధారణ సర్వ సభ్య సమావేశం

## ఎంపిడిఓ. వీరరాజు ..

**యాడికి, అక్టోబర్ 14 :**

మండల కేంద్రంలో ఉన్న ఎంపిడిఓ సమావేశం భవనంలో ఈనెల 16న సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఎంపిడిఓ వీర రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ వీరరాజు మాట్లాడుతూ సాదారణ సర్వ సభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎంపిపి బొంబాయి ఉమాదేవి హాజరవుతారని తెలిపారు. మూడు నెలలు చేసిన అభివృద్ధి పనులు చేయబోయే అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశం నందు త్రాగునీరు, పారిశుద్ధ్యం, పశుపోషణ, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్య, రెవిన్యు స్త్రీ మరియు శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమం (వసతి గృహం), వెలుగు, వైద్యం.ఆరోగ్యం,విద్యుత్, రవాణా (ఎ.పి.స్ఆర్టి సి), హర్టికల్చర్, వాటర్ షెడ్ పనులు, గృహ నిర్మాణము, అడవులు, తదితర అంశాలపై చర్చించడం జరుగునని తెలిపారు. ఈ సమావేశం కు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తప్పక హాజరు కావాలని కోరారు.

# ఒడ్డుపల్లిలో వేడుకగా సంఘ శతాబ్ది ఉత్సవం

**ఆత్మకూరు, అక్టోబర్ 14:**

మండల పరిధిలోని ఒడ్డుపల్లి గ్రామం శ్రీ రామాలయం ప్రాంగణంలో ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో సంఘ శతాబ్ది ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరేష్ కుమార్ ముఖ్య వక్తగా విచ్చేసి ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకనాడు భారతదేశం సుసంపన్నమైనదని, వ్యాపారం కోసం వచ్చిన వారు ఈ దేశాన్ని ఆక్రమించాలని చూసినవారు రు. 3650 లక్షల కోట్లు దోపిడీ చేసుకుని వెళ్లారన్నారు. దేశ ప్రజలలో ఐక్యతలేనితనాన్ని గుర్తించి విదేశీయులు దేశాన్ని దోచుకున్నారని, దేశ ప్రజలలో ఐక్యత సాధించడానికి డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవార్ 1925 లో దసరా పండుగ నాడు ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించారన్నారు. సంస్థ ప్రారంభమైన వాటి నుంచి ఈనాటి వరకు అందులో పని చేస్తున్న కార్యకర్తలు అందరూ కూడా వ్యక్తిత్వనిష్ట కలిగి దేశాభిమానం కలిగి ఉంటారని, నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం పాటుపడతారని పేర్కొన్నారు. సేవే పరమావధిగా సంఘ కార్యకర్తలు నడుచుకుంటారని తెలియజేశారు. ప్రపంచంలో ఏ సంస్థ ఇంత సుదీర్ఘకాలంగా దేశ సేవలో నిమగ్నమైన పరిస్థితి కనిపించదు. అందుకు డాక్టర్ జి అడుగుజాడలలో నడుస్తూ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏడాది పాటు అనేక కార్యక్రమాలు రూపకల్పన చేసి అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక జిల్లా సంయోజక్ రేనాటి నాగేశ్వరరెడ్డి, జిల్లా ప్రచారక్ సుబ్రహ్మణ్యం, మూడు గ్రామాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.

# వస్తువుల, సేవా పన్నుతో పారిశ్రామిక వృద్ధి

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 14:**

వస్తువుల మరియు సేవా పన్ను (జీఎస్టీ)తో పారిశ్రామిక వృద్ధి, వినియోగదారుల వృద్ధికి తోడ్పాటును అందిస్తుందని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు షర్మిల రామయ్య పేర్కొన్నారు. పి వి కె కె పీజీ కళాశాలలోని సెమినార్ హాల్లో జీఎస్టీ 2.0 రిఫార్మ్ పై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ డా . వై మునికృష్ణారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాఘవేంద్రప్రసాద్,ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగంలో సవాళ్లు, జీఎస్టీ స్లాబులు, కామర్స్ రంగంలో ఉన్న ఉజ్వల్ అవకాశాలను ఎలా కైవసం చేసుకోవాలో అంశాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసరావు హరీష్, దామోదర్ నాయుడు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మునికృష్ణారెడ్డి

# ప్రధాని పర్యటనకు శ్రీశైలంలో భారీ ఏర్పాట్లు

## పరిశీలించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా..

**శ్రీశైలం, అక్టోబర్ 14:**

శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను అక్టోబర్ 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దర్శించుకోనున్న సందర్భంగా పోలీసు వారుచేస్తున్న బందోబస్తు ఏర్పాట్లను డిజిపి హరీష్ కుమార్ గుప్తా పరిశీలించారు. ప్రధాని పర్యటించే ప్రదేశాలలో హెలిపాడ్ రోడ్డు మార్గం భ్రమరాంబ గెస్ట్ హౌస్ శివాజీ స్ఫూర్తి



భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా



భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

కేంద్రం గుడి పరిసర ప్రాంతా ప్రదేశాలు సేఫ్ హౌస్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో డిజిపి తో పాటు కర్నూల్ రేంజ్ ఐజి కోయ ప్రవీణ్ ఈగల్ టీం ఐజి ఆర్కే రవికృష్ణ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఏ ఎస్ పి ఎం జావలి ఆత్మకూర్ డిఎస్పీ రామాంజి నాయక్ ఉన్నారు.



శ్రీశైలంలో ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్త

# కార్మికునికి న్యాయం చేయకపోతే ఆందోళన

## ఎమ్మార్పీఎస్ నాయకులు..

**యాడికి, అక్టోబర్ 14 :**

యాడికి మండల పరిధిలోని చింతలాయిపల్లి గ్రామానికి చెందిన రాంపుల్లయ్య ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీలో విధినిర్వహణలో భాగంగా మృత్యువాత పడ్డాడని, అతని కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. చింతరాయపల్లి గ్రామానికి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు రాంపుల్లయ్య భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం రాంపులయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడారు. గ్రామ పెద్దల సమక్షంలో ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ వారు ఇచ్చిన హామీలు కల్పించకపోతే తాడిపత్రి మందకృష్ణ మాదిగ వారియర్స్ టీం పక్షాన రాం పుల్లయ్య కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య మాదిగ, యాడికి మండలం ఎంఎస్‌పి నాయకులు జి నరసింహులు మాదిగ, ఎన్. సూర్యుడు, మాదిగ, జి. కుళ్లాయప్ప మాదిగ, జి. రామాంజనేయులు మాదిగ, ఎం. చిన్న రాముడు మాదిగ, శేఖర్ తదితరులు నివాళులర్పించారు.



రాంపుల్లయ్య భౌతికకాయం వద్ద నివాళు లర్పిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు తాడిపత్రి క్రీడాకారుడు లోకేష్ గౌడ్

**తాడిపత్రి, అక్టోబర్ 14:**

రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఎఫ్ తైక్వాండో పోటీల్లో పాల్గొన్న తాడిపత్రి క్రీడాకారుడు, రాష్ట్ర స్థాయిలో అద్భుత విజయాలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారని మంగళవారం స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శివయ్య, సాయిబాబా తెలిపారు తాడిపత్రికి చెందిన లోకేష్ గౌడ్ జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్ తైక్వాండో పోటీలకు నాగాలాండ్, కోహిమాలో పాల్గొంటారని వారు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ శివగంగాధర్ రెడ్డి ఈ విజేతకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో కూడా గౌరవాన్ని నిలబెట్టాలని కోరుకుంటున్నానని తెలిపారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించి, క్రీడాకారునికి ప్రోత్సాహాన్ని అందించారు. జాతీయ స్థాయిలో తాడిపత్రి క్రీడాకారులు విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి, గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో కోచ్ నరేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



లోకేష్ గౌడ్‌ను అభినందిస్తున్న రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి

# సీనియర్ న్యాయవాది నాగభూషణరావు మృతి

## న్యాయమూర్తుల సంతాపం

**హిందూపురం అక్టోబర్ 14:** సీనియర్ న్యాయవాది పి. నాగభూషణరావు (73) మృతి పట్ల మంగళవారం న్యాయమూర్తులు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాగభూషణ్ రావు చికిత్స పొందుతూ బెంగళూరులో మృతి చెందారు. మృతదేహాన్ని ఇక్కడికి తీసుకురాగా న్యాయమూర్తులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదపపు జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, జూనియర్ సివిల్ జడ్జిలు అశోక్ కుమార్, లలిత లక్ష్మీ హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య లు నాగభూషణరావు మృతి పట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. పలువురు న్యాయవాదులు నాగభూషణరావు వ్యక్తిత్వం, ముక్కుసూటితనం, కక్షిదారులకు న్యాయం చేయడంలో ఆయన తీసుకున్న చర్యలు, బార్ అసోసియేషన్ పురోభివృద్ధికి కృషి తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న శ్రీరాములు కుమారుడు కార్తీక్

# సొంతంగానే వైద్యం

## రొళ్ళ శ్రీరాములు కుటుంబసభ్యులు..

**అగళి, అక్టోబర్ 14:** అగళి సరిహద్దు మండలం రొళ్ళ గ్రామానికి చెందిన శ్రీరాములుకు వెన్నెముక నొప్పి సమస్య ఉండడంతో చాలా రోజులుగా అనంతపురం సవేరా హాస్పిటల్‌లో సొంతంగ వైద్యం చేయిస్తున్నామని కుటుంబీకులు తెలిపారు. నాలుగు రోజుల క్రితం కొన్ని దిన పత్రికలలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగళి శివరాములు సొంత ఖర్చులతో శ్రీరాములుకు వైద్యం చేయించారని వార్తలు వచ్చాయన్నారు. ఇవి నిరాధారమైనవని శ్రీరాములు కుటుంబీకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తనకు ఎలాంటి లోటు లేదని, కుటుంబీకులు బాగా చూసుకుంటున్నారని అన్నారు. శ్రీరాములు కుమారుడు కార్తీక్ మాట్లాడుతూ తమకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేవన్నారు. తమ తండ్రి అంటే మా కుటుంబంలోని వారందరికీ ప్రాణమన్నారు. ఆయన ఆరోగ్యం కోసం ఎంతయినా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం ఎన్డీఏ కూటమి లక్ష్యం

## రాష్ట్రస్థాయి విజేతలు బత్తలపల్లి విద్యార్థులు.. మంత్రి సత్యకుమార్ యాదవ్ తరఫున సన్మానం.. మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు..

**బత్తలపల్లి, అక్టోబర్ 14:** విద్యారంగ అభివృద్ధికి, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని శ్రీ జ్యోతి హై స్కూల్ కు మండల బిజెపి నాయకులతో కలిసి హరీష్ బాబు విచ్చేశారు. జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో అక్టోబర్ 12న హైదరాబాదులో నిర్వహించిన టాలెంట్ ఉత్సవం 2025 రాష్ట్రస్థాయి ప్రతిభ ఫైనల్ పోటీల్లో బత్తలపల్లి శ్రీజ్యోతి హైస్కూల్ విద్యార్థులు ఎం. ధరణి, చరణ్ సేవ్ గర్ల్, సేవ్ బాయ్ చైల్డ్ అనే అంశాలపై ఆంగ్లంలో చేసిన ప్రసంగాలతో విజేతలుగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. విజేతలకు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, బత్తలపల్లి లోని శ్రీ జ్యోతి హై స్కూల్ ను సందర్శించి విజేతలైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ విద్యార్థులకు మంత్రి నుండి అవసరమైన సహకారం ఎల్లప్పుడూ లభిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను వారి కృషిని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ జ్యోతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మిడతల లక్ష్మీనారాయణ, పాఠశాల డైరెక్టర్ మిడతల ధర్మతేజ, బిజెపి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, ధర్మవరం అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ కావేటి మల్లికార్జున, వడ్డే తిరుపతయ్య విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



ప్రతిభావంతతులైన విద్యార్థులు, తల్లిదండ్రులను సన్మానిస్తున్న హరీష్ బాబు

# 29న ఎంపీపీ, వైస్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

## ఎంపీటీసీలకు నోటీసులు జారీ ..

**రొళ్ల, అక్టోబర్ 14 :** ఎంపీపీ, వైస్ ఎంపీపీ అవిశ్వాస తీర్మానానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 29న ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటీసులను మండలంలోని 10 మంది ఎంపీటీసీలకు అధికారులు అందించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీలను పదవి నుంచి తప్పించడానికి అవిశ్వాస తీర్మాణాన్ని ప్రవేశపెట్టాలని ఈనెల 7,8 తేదీల్లో జిల్లా జాయింట్ కలెక్టర్,ఆర్ డి ఓ, జిల్లా పరిషత్ సి ఇ ఓ, స్థానిక ఎంపీడీఓ లకు మండలంలోని 8 ఎంపీటీసీలు వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆర్ డి ఓ ఆనంద్ కుమార్ ఉత్తర్వులు మేరకు ఎంపీడీఓ నాగేశ్వరావు శాస్త్రి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని 10 మంది కి ఎ ఓ ప్రసాద్, ఈ ఓ ఆర్ డి శ్రీనాథ్ నోటీసులు అందించారు. మొత్తం 11 మంది ఎంపీటీసీ లుండగా ఎంపీపీ కవిత విజయరాంగేగౌడ్ మాత్రం నోటీసు అందుకోలేనట్లు తెలుస్తోంది. నోటీసులు అందుకొన్న వారిలో వైస్ ఎంపీపీ లు నాగరాజు, రత్నమ్మ,రత్నగిరి ఎంపీటీసీ జగదీష్ బాబు, గుడ్డుగురికి ఎంపీటీసీ లింగరాజు, ఎం. రాయపురం ఎంపీటీసీ నాగరాజు, హొట్టేబెట్టా ఎంపీటీసీ శివన్న,కాకి ఎంపీటీసీ లక్ష్మి, రొళ్ల-1ఎంపీటీసీ సౌమ్య, హులికుంట ఎంపీటీసీ సుమ, బిజీహళ్లి ఎంపీటీసీ విశాలాక్షి, తదితరులు ఉన్నారు.



నోటీసు అందుకొంటున్న వైస్ ఎంపీపీలు రత్నమ్మ, నాగరాజు, హులికుంట ఎంపీటీసీ సుమ

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప..

**అగళి, అక్టోబర్ 14:** కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా కోటీ సంతకాల సేకరణ కార్యక్రమంను మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రం లోని బస్టాండ్ కూడలిలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద కోటి సంతకాల సేకరణ కు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దుయ్యబడ్డారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ మహేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ కుమార్,అన్ని గ్రామ పంచాయతీల కన్వీనర్లు ముఖ్య నాయకులు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు జయరామప్ప,మాజీ జెడ్పిటిసి శివన్న, సర్పంచులు ముద్దరాజు, లక్ష్మమ్మహనుమంత్రాయప్ప,కృష్ణప్ప,రామకృష్ణప్ప, బసవరాజు,సరస్వతి వెంకటస్వామి,సుజాత రామన్న,మధు,ఎంపీటీసీ సభ్యులు మంజుల సతీష్, విమల సదానందారాధ్య, సీనియర్ నాయకులు గోవిందప్ప, మైలారప్ప, గిరీష్, డ్రైవర్ కృష్ణ,యువ నాయకులు వినయ్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో పాల్గొన్న వైకాపా నాయకులు

# పైపేడు గ్రామ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

**ముదిగుబ్బ, అక్టోబర్ 14:** ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి పంచాయతీ పరిధిలోని పైపేడు గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ధర్మవరం ఎమ్మెల్యే, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సూచనలతో మంగళవారం "కాన్స్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్" - గ్రామాభివృద్ధి లో భాగంగా అధికారులు పైపేడులో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విలేజ్ కమిటీ సభ్యులు, మంజునాథ, పీఐఏ డిప్యూటీ ఇంజనీర్ తిరుమల రెడ్డి సిబ్బందితో గ్రామాన్ని సందర్శించారు. ప్రజలతో సమావేశమై గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రహదారులు, మంచినీటి సౌకర్యం, ట్యాంకులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధి కొరకు తగిన ప్రణాళికలు, అంచనాలతో సిద్ధం చేశారు. భవిష్యత్తులో పైపేడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చినగాని నరసింహ యాదవ్, తలుపుల చిన్న శ్రీనివాసులు, బాలురెడ్డి, ఆంజనేయులు, డీలర్ వెంకటకృష్ణ, చినగాని రామాంజనేయ యాదవ్, కోటేశ్వర్ పెద్ద శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు



ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

# ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మికి జ్యోతుల ఉత్సవాలు

## నేడు గ్రామాల్లో కొల్లాపూరి మహాలక్ష్మి ఊరేగింపు

**రొళ్ల, అక్టోబర్ 14 :** మండల పరిధిలోని గొట్టుగురికి, గొట్టుగురికి గొల్లహట్టి, క్యాతప్పాపాళ్యం కాడప్పాపాళ్యం గ్రామంలో మంగళవారం కొల్లాపురి మహాలక్ష్మి కి జ్యోతుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా కొల్లాపురి మహాలక్ష్మి జాతర ఉత్సవాలకు సోమవారం సాయంత్రం రత్నగిరి నుంచి అమ్మవారిని వివిధ రకాల పూలు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాలతో మంగళ వ్యాయిద్యాల నడుమ ఊరేగింపుగా గొట్టుగురికి గ్రామానికి తీసుకొచ్చారు. మంగళవారం ఆ గ్రామాల్లో అమ్మవారికి మహిళలు భక్తి శ్రద్ధలతో జ్యోతులను అర్పించారు. బుధవారం గ్రామంలో వాడవాడలా అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



ప్రత్యేక అలంకరణలో కొల్లాపూరి మహాలక్ష్మి




కొల్లాపూరి మహాలక్ష్మికి జ్యోతులు మోస్తున్న మహిళలు

# లక్ష్యాన్ని గుర్తుచేస్తూ నిద్రపోకుండా చేసేదే నిజమైన 'కల'

## నేడు అబ్దుల్ కలాం జయంతి..

" 'కల' అనేది మనం నిద్రించే సమయంలో వచ్చేది కాదు, మన లక్ష్యాన్ని గుర్తుచేస్తూ నిద్రపోకుండా చేసేదే నిజమైన 'కల' " అని అబ్దుల్ కలాం చెప్పారు. డాక్టర్ అవుల్ ఫకీర్ జైనలబ్దీన్ అబ్దుల్ కలాం కేవలం భారత రాష్ట్రపతి మాత్రమే కాదు ఒక భారతీయ శాస్త్రవేత్త, ఉపాధ్యాయుడు మరియు రచయిత కూడా. కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో ఒక నిరుపేద తమిళ ముస్లిం కుటుంబంలో జన్మించారు. తండ్రి పేరు జైనులబ్దీన్, తల్లి ఆషియమ్మ. పేద కుటుంబం కావడంతో కలాం ఒక వైపు పాఠశాలలో చదువుకుంటూనే తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారు. ఇలా తండ్రి పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటూనే ఆయన రామేశ్వరంలోని రామనాథపురం స్క్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్ లో తన పాఠశాల విద్యను పూర్తి చేసారు. చదువులో తొలినాళ్ళలో సగటు విద్యార్థిగా ఉన్న కలాం క్రమక్రమంగా తన పట్టుదల, అకుంఠిత దీక్షతో ప్రతిభావంతునిగా మారారు. పాఠశాల విద్య అనంతరం తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి భౌతికశాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పట్టా పొందారు. అంతటితో సంతృప్తి చెందకుండా ప్రఖ్యాత మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటి) నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. తరువాత 1960 లో, కలామ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్(డిఆర్‌డివో) లో శాస్త్రవేత్తగా చేరారు. ఇందులో ఆయన భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ ను కూడా తయారు చేశారు. అనంతరం 1969 లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో(ఇస్రో) చేరారు . ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ




వాహనం(ఎస్ఎల్వి-111) తయారీలో పనిచేసారు.

1970, 1990 మధ్య కాలంలో, కలామ్ పిఎస్-ఎల్‌వి, ఎస్ఎల్‌వి-111 ప్రాజెక్టుల అభివృద్ధికి పనిచేశారు. ఇందులో ముఖ్యమైన ఘట్టం 1970 లలో ఎస్ఎల్వి రాకెట్ ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం, ఇది ఇస్రో చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది. " అగ్ని" క్షిపణిని తయారుచేసి భారతదేశానికి ఒక అమూల్యమైన కానుక అందజేసిన మహనీయుడు కలాం. కలాం ప్రస్థానం అంతటితో ఆగలేదు. కలాం సేవలను గుర్తించిన రాజకీయ పార్టీలు ఆయనను దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా ప్రకటించాయి. ఆ ఎన్నికలో లక్ష్మీ సెహగల్ పై 90 శాతం పైగా ఓట్లతో కలాం విజయం సాధించారు. 2002 జూలై 18 న అబ్దుల్ కలాం భారత రాష్ట్రపతిగా ఎన్నికై చరిత్రను తిరగరాశారు. ఒక సాధారణ వ్యక్తి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి స్థాయికి ఎదిగడం ఎందరికో ఆదర్శంగా మారింది. 2007 వరకు రాష్ట్రపతిగా సేవలు అందించి ఆ పదవికే వన్నె తెచ్చారు. తన జీవితకాలంలో ఆయన సేవలకు భారతరత్న, పద్మభూషణ్, పద్మవిభూషణ్ తో పాటు లెక్కలేనన్ని జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆయనకు వచ్చాయి. కలాం రచించిన ' వింగ్స్ ఆఫ్ ఫైర్ ' ఆత్మకథ ఎందరో యువకులకు ఆదర్శంగా మారింది. ఆయన తరచూ విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు సందర్శిస్తూ విద్యార్థులతో ముచ్చటించేవారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగే ప్రశ్నలకు ఆయన ఎంతో ఓపికగా వింటూ సమాధానాలు చెప్తూ వారిని ప్రోత్సహించేవారు.

కలాం ఒక వ్యక్తి మాత్రమే కాదు, భారత రాజ్యాంగ సంరక్షకుడు కూడా. లౌకికవాదం అనే పదానికి నిర్వచనంగా అబ్దుల్ కలాంను పేర్కొనవచ్చు. జన్మతః ముస్లిం అయినా ఆయన అన్ని మతాలను గౌరవించేవారు, ఖురాన్ గ్రంథం హాతో పాటు భగవద్గీత కూడా చదివి వాటి సారాన్ని అణువణువునా నింపుకున్న స్ఫూర్తి ప్రదాత కలాం. హిందూ - ముస్లిం అంటూ దేశభక్తిని విడదీస్తున్న ప్రస్తుత తరం కలాంను ఆదర్శంగా తీసుకోవాలి. అబ్దుల్ కలాం కలలుగన్న సమాజం తయారుచేయాలంటే ఆయన పేరిట విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఆయన భావజాలంతో కూడిన విద్యను అందిచడం ఎంతో ముఖ్యం. స్వార్థ రాజకీయ నాయకులు , అవినీతి పరులు , మతవిద్వేషులను చూస్తూ బాధపడే భరతమాత అబ్దుల్ కలాం లాంటి నిస్వార్థ ముద్దుబిడ్డలు కూడా తనకు జన్మించినందుకు సంతోషపడుతోంది. తన కీర్తిప్రతిష్టలు కాపాడే వందలాది అబ్దుల్ కలాంలు మళ్ళీ జన్మించాలని భారతదేశం కలలుకంటోంది.

అబ్దుల్ కలాం
ఆప్ కో సారా భారత్
కర్తాహై సలాం ...



షేక్ ఖలందర్ ,
రాష్ట్ర అధ్యక్షులు,
ముస్లిం సంక్షేమ సంఘం,
ఆంధ్రప్రదేశ్.
సెల్: 9550790270

# పొలాల్లో పంటకోత ప్రయోగాలు

**తనకల్లు, అక్టోబర్ 14:** తనకల్లు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి రైతు సాగు చేసిన పంట పొలాలలో పంట కోత ప్రయోగాలు చేయడం ద్వారా రైతులకు పంట బీమా వర్తిస్తుందని వ్యవసాయ అధికారి భారతి గణాంకాధికారి భాస్కర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో పంట కోత ప్రయోగాల పై ఆర్ ఎస్ కె సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. అనంతరం ఏఎస్ఓ రెడ్డివారి పల్లి గ్రామ రైతు అయిన మస్తాన్ పొలం నందు పంటకోత ప్రయోగంపై ఆర్ ఎస్ కె సిబ్బందికి వివరించారు. ఈనెల 25 లోగా పంట కోత ప్రయోగాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ తో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు



పంటకోత ప్రయోగాలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి భారతి

# సహజ వ్యవసాయ వారసత్వానికి ప్రతిరూపం

## ప్రధాని చేతుల మీదుగా అవార్డు.. గంగమ్మకు దక్కిన గౌరవం .. మహిళా రైతు కృషి దేశానికి ఆదర్శం.. మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందన..

**బత్తలపల్లి, అక్టోబర్ 14:** సహజ వ్యవసాయంలో తన నిబద్ధతకు సాకే గంగమ్మ జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. బత్తలపల్లి మండలం రాఘవంపల్లి గ్రామానికి చెందిన ఈ మహిళా రైతును 'ధన ధాన్య యోజన' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సన్మానించారు. గంగమ్మ కృషి దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంగళవారం రాఘవంపల్లి గ్రామానికి వెళ్లిన మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు కొనియాడారు. ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గంగమ్మ ఇంటికి వెళ్లి అభినందించి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో ఫోన్లో మాట్లాడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ సహజ వ్యవసాయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే సామల చిత్రకళ, ఎద్దుల బండి ప్రతిరూపంతో మహిళా రైతును సన్మానించారన్నారు. గంగమ్మను అభినందిస్తూ ప్రకృతి ముందుకు నడిపితే రైతులు ఎదుగుతారని భారత్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ బాబు వెంట బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు వీరినారప్ప, ధర్మవరం అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ కావేటి మల్లికార్జున, వడ్డే తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



మహిళ రైతు గంగమ్మను అభినందిస్తున్న హరీష్ బాబు

# పందులు స్వైర విహారం!

## పెద్దకడబూరులో లోపించిన పారిశుద్ధ్యం.. పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది..

**పెద్దకడబూరు, అక్టోబర్ 14 :**
పెద్దకడబూరు గ్రామంలోని మఠం వీధిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించినా గ్రామ పంచాయతీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని కాలనీవాసులు మంగళవారం వాపోయారు. ఇక్కడి డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయి కంపువాసన కొడుతున్నా ఇటు వైపు చేసే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మఠం చుట్టుపక్కల పందులు విచ్చలవిడిగా సంచరించడంతో చుట్టుపక్కల కుటుంబాల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మఠం వీధిలో పారిశుద్ధ్య నెలకొల్పాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.


స్వైర విహారం చేస్తున్న పందులు


చెత్తాచెదారంతో నిండిపోయిన డ్రైనేజీలు. మఠం వీధిలో కంపుకొడుతున్న డ్రైనేజీ

# వైసీపీ దుష్ప్రచారాన్ని ప్రజల్లో తిప్పికొట్టాలి

## టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 14 :**
కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజల్లోకి వెళ్లి తిప్పి కొట్టాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దకడబూరులోని నరవ రమాకాంతరెడ్డి స్వగృహం నందు టీడీపీ టౌన్ అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లాకు వస్తున్న నేపథ్యంలో పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వెళ్లి జయప్రదం చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 16 నెలల్లోనే కూటమి ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ఇటివలే ఆటో డ్రైవర్ సేవలో పథకం ద్వారా 2.3 లక్షల మందికి ఒక్కొక్కరికి 15 వేలు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం ద్వారా అభివృద్ధికి బాటలు వస్తుంటే


టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి


టీడీపీ సమావేశానికి హాజరైన టీడీపీ శ్రేణులు

వైసీపీ మెడికల్ కళాశాలలపై నానా యాగి చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. వైసీపీ ఏ కార్యక్రమం చేసినా రాష్ట్రంలో ఉనికి కోసమేనని ఎద్దేవా చేశారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోయినా నెలకోసారి మాత్రమే అమరావతికి వేతనం తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. బాబు హయాంలో పత్తి ధర రైతులకు ఆశాజనకంగా ఉందన్నారు. మండలంలోని టీడీపీ కార్యకర్తలు అధైర్య పడొద్దని, విడతల వారిగా అందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ నెల 16న ప్రధాని మోదీ జిల్లా పర్యటనకు వస్తున్నారని, ఇందు కోసం గ్రామాలకు బస్సులు వస్తాయని వేలాది తరలి వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, బీపీ ఈరన్న, రాజశేఖర్, పెద్దయ్య, ప్రతాప్ రెడ్డి, దాసప్ప రెడ్డి, తాయన్న, సర్దార్ బాషా, బొగ్గుల తిక్కన్న, ఉలిగయ్య, నరసన్న, హనుమన్న, నరసింహారెడ్డి, భీమ్ రాయుడు, రామలింగ, జనార్దన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# మగపిల్ల వాడు పుట్టలేదని రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**ఆదోని, అక్టోబర్ 14:**
ఆదోని మండలం మధిర గ్రామానికి చెందిన గంపల సోమప్ప (31) తనకు మగ పిల్లలు కలగలేదని మనస్థాపం చెంది గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఆదోని రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే .గోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఆత్మహత్య చేసుకున్న సోమప్పకు 8 సంవత్సరాల క్రితమే పెళ్లి కావడం జరిగింది. ఇతనికి ఒక కూతురు కూడా ఉంది. అయితే తనకు మగ పిల్లలు పుట్టలేదని బాధపడుతూ మనస్థాపం చెంది ఆదోనికి సమీపంలో ఉన్న ఇష్వి రైల్వే లైన్ 501/18బి20 కిలోమీటర్ వద్ద వస్తున్న గూడ్స్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గోపాల్ తెలిపారు. రైలు కింద పడిన సోమప్పకు రక్త గాయాలు కలిగి సంఘటనా స్థలంలోనే మృతి చెందాలని రైల్వే ఎస్సై గోపాల్ పేర్కొన్నారు.


మృతుడు సోమప్ప


రోదిస్తున్న మృతుని కూతురు


సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు .రోధిస్తున్న కుటుంబ సభ్యులు

# ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితం

## కోసిగి, కౌతాళం మండలాల్లో 512 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు..

**కౌతాళం, అక్టోబర్ 14:**
ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగా కోసిగి, కౌతాళం మండలకు 512 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల సమితి సమావేశం హనుమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ మండల కార్యదర్శి సాయి వర్మ వారు మాట్లాడుతూ దేశంలోనే అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి కౌతాళం మండలాల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి సెప్టెంబర్ 2 వ తేది కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయడంలో మొదట ప్రాధాన్యత ఇవ్వాలని దఫల వారి ఉద్యమాలు నిర్వహించడం వినతి పత్రాలు ఇచ్చారు. అందుకు జిల్లా


మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యస్.వీరేష్..



సమావేశంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ మంత్రి స్పందించి మెగా డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో రాష్ట్రంలోనే మొదటి ప్రాధాన్యత రెండు మండలాలకు 512 ఉపాధ్యాయ పోస్టులు భర్త చేయడం కోసిగి, కౌతాళం మండలాల విద్యార్థులకు ప్రజలకు ఎంతో శుభ పరిణామం హర్షం వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో వున్న 6,400 కోట్ల. రూపాయుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిపు బకాయిలను వెంటనే విడుదల చేయాలి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను 'పిపిపి ' విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలి, ప్రభుత్వ పాఠశాల మూసివేయబడ్డా పాఠశాలలను పునః ప్రారంభించాలి, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలి. పేద విద్యార్థులకు పి.జీ విద్యను దూరం చేసే జి.ఓ. నెం : 77 ను రద్దు చేయాలి,రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా వున్న. 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో మౌళిక. వసతులు కల్పించి, విద్యార్థుల మరణాల్ని అరికట్టాలి, కామన్ పీ.జి సెట్ విధానాన్ని రద్దు చేసేలా కూటమి ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంపీ ఎమ్మెల్యేలు మంత్రుల నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురు బసవరాజ్, మహిళ కన్వీనర్స్, షాలిని, రత్న, మహేశ్వరి, లత, నరసింహులు, నూర్, రవి, శివశంకర్, స్వామి మండలం నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనకు పటిష్ట బందోబస్తు

## నంద్యాల ఎస్పీ సునీల్ శరాన్

**శ్రీశైలం, అక్టోబర్ 14:**
శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ప్రధాని నరేంద్ర మోదీ 16వ తేదీ దర్శించుకోనున్నార. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1800 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరాన్ తెలిపారు. పది సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్కు ఒక ఉన్నత అధికారిని ఇన్చార్జిగా నియమించామన్నారు. జియోగ్రాఫికల్ మ్యాప్ ద్వారా ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. రోడ్డు మార్గాలలో ముఖ్యమైన కూడలలో గుడి పరిస ప్రాంతాలలో శ్రీశైలానికి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. 24/7 వాహనాలను తనిఖీ చేస్తూ కమాండ్ కంట్రోల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ కెమెరాలను పరిశీలించాలన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాల న్నారు. శివాజీ స్ఫూర్తి కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ కొరకు రూఫ్ టాప్ స్పెషల్ పార్టీలను నియమించుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలాగా అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు.




బందోబస్తు ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న నంద్యాల జిల్లా ఎస్పీ


# ప్రధాని మోడీ పథకాలకు ప్రజల ఆదరణ

## 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పరిశ్రమలు కనుమరుగయ్యాయి.. కర్నూలు, నంద్యాల జిల్లాల పారిశ్రామికీకరణ.. కర్నూలుకు హైకోర్టు తెస్తాం .. మాజీ ఎంపి టీజీ వెంకటేష్..

**ఆదోని, అక్టోబర్ 14:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పథకాలకు, కార్యక్రమాలకు ప్రజల ఆదరణ లభిస్తుందని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూల్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన పర్యటిస్తున్న ఏర్పాట్లను ఆయన కూటమినేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు


మాట్లాడుతున్న కూటమి నాయకులు

చేసిన విలేకరుల సమావేశంలో టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఒకే దేశం, ఒకటే పన్ను విధానాన్ని అమలు చేసి దేశాభివృద్ధికి మోడీ కృషి చేస్తారని అన్నారు. జి.ఎస్.టి సంస్కరణలో భాగంగా పన్నులను తగ్గించారని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ రాజకీయ చతురత వలన రష్యా నుంచి కొనుగోలు చేసి దేశానికి ప్రజలకు ఎంతో మేలు చేశారని ప్రధాని కొనియాడారు. ఇతర మార్గాలను అన్వేషించి ఆదాయ వనరులను పెంచి జిఎస్టి తగ్గించారని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ లో కేంద్ర ప్రభుత్వంతో ఎన్నోసార్లు చర్చించి ఆర్థిక వనరులను తీసుకొని వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక వనరులతో పాటు కర్నూలు, నంద్యాల జిల్లాలలో పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని చెప్పారు, 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అనేక పరిశ్రమలు కనుమరుగవుతున్నాయని టీజీ వెంకటేష్ ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రానికి ఎన్నో సమస్యలు


మాట్లాడుతున్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్


ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ఎంతో సహాయం చేసి ఆదుకుంటుందని స్పష్టం చేశారు. మళ్లీ పరిశ్రమల ఏర్పాటుకు కర్నూలు జిల్లాలో ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కర్నూల్లో హైకోర్టు బెంచ్ కు కృషి చేస్తామని అన్నారు. బిజెపి పార్టీ రాయలసీమ అభివృద్ధికి డిక్లరేషన్ ప్రకటించింది కాబట్టి ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కర్నూల్ లో శీతాకాలం, లేదా వేసవికాలం శాసన సభా సమావేశాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాల్సి ఉందని అన్నారు రాష్ట్రానికి ఆర్థిక వనరులు ఎంతో అవసరం కాబట్టి కేంద్రంతో ఆర్థిక వనరులు రాబట్టడానికి నిత్యం కృషి జరుగుతుందని చెప్పారు. దేశంలో హైవే రోడ్లు కానీ విని ఎరుగని రీతిలో నిర్మాణాలు జరిగాయని చెప్పారు. నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాలో ఈనెల 16వ తేదీన జరిగే పర్యటనను ప్రజలు విజయవంతం చేస్తారని టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు , బిజెపి నాయకులు విట్టా రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.


రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు పాల్గొన్న దృశ్యం


ఎంపికైన క్రీడాకారులు

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఆదోని విద్యార్థి ఎంపిక

**ఆదోని, అక్టోబర్ 14:**
ఆదోని పట్టణంలోని జ్యోతిర్మయి జూనియర్ కాలేజ్ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి అబ్దుల్ రహమాన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జ్యోతిర్మయి కాలేజ్ కరస్పాండెంట్ రఘురామయ్యా తెలిపారు. కర్నూలు నగరంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి త్రో బాల్, హాకీ, క్రికెట్ మూడు ఆటల ఎంపిక పోటీల్లో అబ్దుల్ రహమాన్ ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడన్నారు.


అబ్దుల్ రహమాన్


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న

# ప్రజా ఆరోగ్యానికే రక్త పరీక్షలు

**రామకుప్పం, అక్టోబర్ 14:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఉచిత 48 రకాల రక్త పరీక్షలను ప్రజా ఆరోగ్యానికే చేపట్టినట్లు క్లిస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మంగళవారంలోని లింగాపురం, రామకుప్పం, గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి రక్త పరీక్ష సేకరణ చేశారు. మధుమేహం, లివర్, కిడ్నీ, కొలెస్ట్రాల్ తదితర పరీక్షలు చేసి ఫలితాలను ఆన్లైన్ లో నమోదు చేయనున్నారు. రక్త పరీక్షల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వైద్యుల చేత ఆరోగ్య సమస్యలపై చికిత్సలందించి పలు సూచనలు ఇవ్వనున్నారు. మండలం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం, నేతలు కోదండ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,మోహన్ బాబు, చంద్రబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


సీఎం చంద్రబాబు నాయుడుతో మనోహర్

# రెస్కో డైరెక్టర్‌గా మనోహర్

**రామకుప్పం, అక్టోబర్ 14:**
కుప్పం నియోజకవర్గ సహకార విద్యుత్ సంస్థలో మరో ఇద్దరికి చోటు దక్కింది. రామకుప్పం మండలం ననియాల గ్రామానికి చెందిన బి.మనోహర్, వికోట మండలం చెందిన ఎం. జె చంద్రశేఖర్ లకు రెస్కో డైరెక్టర్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కుప్పం నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవలే రెస్కో పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు. అదనంగా మరో ఇద్దరిని చేర్చి అవకాశం కల్పించారు. రెస్కో పరిధిలో ఉన్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రెస్కో డైరెక్టర్ పరిధిలోని రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.రెస్కో డైరెక్టర్ గా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఊడ ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశాడుకృషి చేస్తామన్నారు.

# తెలంగాణ నుంచి నైరుతి రుతు పవనాల ఉపసంహరణ

**హైదరాబాద్, అక్టోబర్ 14:**
తెలంగాణలో వర్షాకాలం అధికారికంగా ముగిసింది. 2025, అక్టోబర్ 13వ తేదీ నాటికి ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్ వరకు నైరుతి రుతుపవనాలు తిరోగమించగా, ఇవాళ్టితో (అక్టోబర్ 14) రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల నుంచి కూడా ఈ రుతుపవనాలు పూర్తిగా ఉపసంహరించనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. రుతు మార్పు దశలో భాగంగా ఈరోజు, రేపు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. గాలులు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది.

# ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

## డీసీసీబీ చైర్మన్ మంచూరు ..

**బద్వేల్, అక్టోబర్ 14:**
ఈనెల 16వ తేదీన ఉమ్మడి కర్నూల్ జిల్లా ఓర్వకల్లు మండ లం నన్నూరు వద్ద జరుగుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.



మంగళవారం డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జివిస్టి 2.0 సంస్కరణల అమలు తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో బహిరంగ సభను నిర్వహించి జీఎస్టీ 2.0 ప్రతి ఫలాలు ప్రజలుకు వివరిస్తారన్నారు. ప్రజలను అడిగి తెలుసుకుంటారన్నారు. జీఎస్టీ సంస్కరణలను దేశంలో మొదటగా సమర్ధించిన నాయకుడు విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అదేవిధంగా కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. దీంతో వ్యాపారస్తులకు ప్రయోజనం కలిగిందన్నారు. ఓర్వకల్లులో రూ. లక్ష కోట్లతో పెట్టుబడులు వచ్చి పారిశ్రామిక హబ్బుగా అభివృద్ధి చెందుతుందని ఈ సమయంలో ప్రధాని పర్యటనతో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని మోడీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. దీంతో శ్రీశైలం ఆలయానికి నిధులు వచ్చి ఆలయం ఇంకా ఎక్కువ అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. మూడు లక్షల మందితో నిర్వహించే బహిరంగసభను టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు టీడీపీ బూత్, క్లస్టర్ ఇంచార్జిలు ప్రత్యేక చొరవ తీసుకొని నియోజవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు 60 శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మందులను పరిశీలిస్తున్న ఏవో అమర్ నాథ్ రెడ్డి

# రైతులకు నాణ్యమైన మందులు విక్రయించాలి

## వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి

**దువ్వూరు, అక్టోబర్ 14:**
పురుగుల మందుల దుకాణదారులు రైతులకు నాణ్యమైన మందులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారము మండల కేంద్రమైన దువ్వూరులోని పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. వినాయక మందుల దుకాణములో పలు కంపెనీలకు చెందిన మందులను శాంపిల్ తీసుకుని ల్యాబ్ కు పంపడం జరిగిందని ఏవో తెలిపారు. రైతులకు కంపెనీ మందులనే వినియోగించాలని, ప్రభుత్వం అనుమతి లేని మందులను విక్రయించినట్లయితే ఆ దుకాణం పై కేసు నమోదు చేయబడునని తెలిపారు.

# బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరం

## బాల్యవివాహాల గురించి తెలుసుకోవాలి.. కిశోర బాలికలకు అవగాహన అవసరం .. సూపర్ వైజర్ జమీలా..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 14 :**
బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జమీలా పేర్కొన్నారు. ఆడపిల్లను చదివించి ఎదగనిద్దామని కిషోర బాలికలకు ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం ఎంతైనా ఉందని ఆమె వివరించారు. మంగళవారం ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని దస్తగిరిపేట సెక్టార్ లోని కోట వీధిలోని గవర్నమెంట్ బాలికల హైస్కూల్లో కిశోర బాలికలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులందరూ మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జమీలా మాట్లాడుతూ నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. ముఖ్యంగా పౌష్టికాహార విశిష్టత గురించి వారికి కూలాంశంగా తెలియజేశారు.



మానవహారంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు




విద్యార్థులతో మాట్లాడుతున్న సూపర్వైజర్ జమీలా

# రోడ్డుకు అడ్డంగా గోడకట్టేసిన పోలీసులు

## దశాబ్ధాలుగా కొనసాగుతున్న రోడ్డును అడ్డుకోవడంపై నిరసనలు మున్సిపల్ కమీషనర్, మదనపల్లె డీఎస్పీకి విజ్ఞాపన..

**మదనపల్లె, అక్టోబర్ 14 :**
దశాబ్దాలుగా కొనసాగుతున్న రోడ్డుమార్గాన్ని పోలీసులే అడ్డుకొని ఏకంగా రోడ్డుపై గోడ కట్టడం ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందికరం. మున్సిపల్ ప్లానింగ్‌లో సైతం ఉన్న రోడ్డును పోలీసులే అడ్డుకొని ఏకంగా గోడకట్టడం అన్యాయమని అమినేని వీధి, కజిన్స్‌వీధి, కోర్టు వీధి నివాశితులు మంగళవారం మదనపల్లె మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసనలు చేపట్టారు. అనంతరం బాధితులు టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ దేవేంద్రబాబు(చిన్ని), బీజేపీ నాయకురాలు అంజనా చౌదరీ, కౌన్సిలర్ నాగార్జునబాబు(గాంధీ) మాట్లాడారు. పోలీసులు ఏమిచేసినా అడ్డుకోరని.. రాత్రికి రాత్రే రోడ్డుపై గోడ కట్టడం విద్యార్థులకు, ఉద్యగులకు ఇబ్బందికరంగా ఉందన్నారు. నాలుగు వీధులలో సుమారు 3వేలకు పైగా కుటుంబాలు ఉంటూ.. ఆ రోడ్డుమార్గంలో సంచరించే వారని పేర్కొన్నారు. మా వీధుల నుండి బెంగుళూరు రోడ్డులో ఉన్న స్కూళ్ళు, కాలేజీలు ఇతర అవసరాల కోసం చాలా దశాబ్దాలుగా కోర్టు వెనుక వీధి నుండి మదనపల్లి తాలూకా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ల ముందు నుండి పోవుటకు దారి ఉండేదన్నారు. ఇదివరలో అనగా 2009 నవంబరు 21న తేదీన అప్పటి తాలూకా, వన్ టౌన్ పోలీసులు రోడ్డుకు అడ్డంగా బండలు నాటారని గుర్తుచేశారు. నాడు మా వీధిలోని ప్రజలకు రాకపోకలు స్తంభించి పోయాయని, నాడు 25వ వార్డు కౌన్సిలర్ మార్పూరి నాగార్జునబాబు 2009 నవంబర్ 21న మండల న్యాయ సేవా సమితి, మదనపల్లి ఛైర్మన్‌కు ఒక పీఎల్పీ అర్జీని ఇవ్వడం జరిగిందన్నరు. ఆ పీఎల్పీ నెం.111/2009 తరువాత మదనపల్లె కోర్టు పోలీసులకు నోటీసులు జారీ చేసి పిలిపించినారు. 2009 డిసెంబర్ 19న అర్జీదారులు, పోలీసులు హాజరైయ్యారు. నాడు మండల న్యాయసేవా సమితి ఛేర్మన్ ఇరువురిని విచారించి పోలీసులు రోడ్డుకు అడ్డంగా నాటిన బండలను తొలగించాలని చెప్పగా అందుకు పోలీసులు సమ్మతించారని గుర్తు చేశారు. ఈ విధంగా కేసు రాజీ అయినందున పీఎల్పీ నెం. 111/2009 కేసును మూసివేశారు. . మరుసటి రోజు రోడ్డుకు అడ్డంగా ఉన్న బండలను తొలగించారు. నాటి నుండి ప్రజలు అమినేని వీధి నుండి పోలీసుస్టేషన్ ముందు రోడ్డు గుండా బెంగుళూరు రోడ్డుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇదిలావుండగా గత నాలుగు రోజుల కితం అకస్మాత్తుగా రాత్రికి రాత్రే అదే రోడ్డుకు అడ్డంగా గోడ వెలసింది. పోలీసులను అడిగితే.. మాపై తప్పుడు కేసులు పెడతారని, దౌర్జన్యం చేస్తారని భయపడి మేము అడుగలేదు. అయితే రోడ్డు కట్టింది.. ఆ రెండు పోలీస్ స్టేషన్‌ల పోలీసులే అని తెలిసిందన్నారు. ఈ రోడ్డుకు అక్రమంగా అడ్డంగా కట్టిన గోడను తొలగించకపోతే.. అమినేని వీధి, రాటకొండవీధి, కజిన్స్ వీధి ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. బెంగుళూరు రోడ్డుకు, కోర్టుకు వాహనాలలో రావాలి అంటే
సమయము ఎక్కువ లేట్ అవుతుంది, కోర్టులో గంగమ్మ ఊరేగింపుకు కూడా వేరే దారి లేదన్నారు. సదరు రోడ్డు మునిసిపాలిటి ప్లానులో కూడా రాకపోకలకు రోడ్డుగా చూపబడిందని పేర్కొన్నారు. వన్‌టౌన్, తాలూకా పోలీసులను పిలిపించి, విచారించి రోడ్డుకు అడ్డంగా, అక్రమంగా కట్టిన గోడను తొలగించి మాకు రాకపోకలకు వున్న రోడ్డును యదావిధిగా కొనసాగించాలని మదనపల్లె మున్సిపల్ కమీషనర్‌కు విజ్ఞాపపత్రం అందజేశారు.



రాత్రికి రాత్రే రోడ్డుకు అడ్డంగా గోడ కట్టేసిన పోలీసులు



మదనపల్లె మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన అమినేనివీధి, కజిన్స్‌రోడ్, రాటకొండవీధి నివాసితులు



ధర్నా చేస్తున్న రైతులు

# వ్యాపారుల సిండికేట్ .. ధరల తగ్గింపు

## రైతు సంఘం ఆందోళన

**ఆదోని, అక్టోబర్ 14:**
పత్తి వేరుశనగ పంటలకు కనీసం మద్దతు ధరలు అమలు చేయాలని, గత వారం రోజులుగా వ్యాపారస్తులు సిండికేట్గా ఏర్పడి పత్తి, వేరుశనగ పంట ధరలను క్వింటాలకు 500 నుండి 1000 రూపాయలు వరకు తగ్గించి వేశారని దీనికి నిరసనగా మంగళవారంరైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే వేరుశనగ పంట ధర కూడా తగ్గించారని, వేరుశెనగ పంట కనిష్ట ధర 4000 రూపాయలు లోపే ఉందని ,పత్తి పంట కనిష్ట ధర 4000 రూపాయలు లోపే, కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థ ఉన్న, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కూలీలు విత్తనాల ఖర్చు కూడా రావడం లేదని కావున తక్షణమే సీసీఐ, మార్ఫెడ్, ఆయిలఫెడ్ తదితర ప్రభుత్వ సంస్థల ద్వారా కనీసం మద్దతు ధరలకు పత్తి వేరుశనగ పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో జరుగుతున్న వడ్డీ దోపిడీ తూకాల్లో దోపిడి అరికట్టాలని, మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు కల్పించాలని ,పత్తి దిగుమతులను నిషేధించాలని పత్తి టెండర్లను మధ్యాహ్నం రెండు గంటల లోపే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ యార్డ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రభుత్వం ఒత్తిడి మేరకు పత్తి దిగుమతి సుంకం 11 శాతాన్ని రద్దు చేయడం వల్ల పెద్ద ఎత్తున మనదేశంలోకి పత్తి దిగుమతి అవుతుందన్నారు. ఈ సుంకం రద్దు డిసెంబర్ వరకు పొడిగించడం వల్ల మనదేశంలోని టెక్స్టైల్ కంపెనీలు, ఎగుమతి చేసే దేశాలు లాభపడుతున్నాయి. కానీ మన దేశ రైతులు పండించిన పత్తి పంట ధర పడిపోయి అప్పుల పాలవుతున్నారని అన్నారు. మరి కొంతమంది భూముల అమ్ముకోవడం ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అమెరికాకు పత్తి రైతాంగాన్ని తాకట్టు పెట్టొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారము పత్తి పంటకు కనీసం మద్దతు ధర పదివేల రూపాయలు ఉండాలి. కానీ వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వం నిర్ణయించిన కనీసం మద్దతు ధర క్వింటాల్కు 8000 రూపాయలు కూడా నేటి వరకు అమలు కావడం లేదు. ఆదోని వ్యవసాయ మార్కెట్లో పత్తి టెండర్లు ఆలస్యం రావడం వల్ల రాత్రి 12 గంటలైనా పత్తి పంట తూకాలు వేసి కొనుగోలు చేయడం లేదు. దీనివల్ల రైతులు వాళ్ల సొంత ఊర్లకి వెళ్లలేక రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నారు. కావున వీలైనంత తొందరగా టెండర్లు నిర్వహించి తూకాలు వేయాలని డిమాండ్ చేశారు. వర్షం వస్తే పంటలకు యార్డ్ లో రక్షణ లేదని డ్రైనేజీ వ్యవస్థ సరిలేదని అవసరమైనన్ని తార్పాలిన్లు రైతులు కు అందించాలని కార్యదర్శిని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు, కనీస మద్దతు ధరలు అమలయ్యే వరకు పోరాడాలని రైతులకు పిలుపునిచ్చారు. ఎరువులు పురుగుమందులు మీద జివిస్టి తగ్గించలేదని, యూరియా ఎరువులు సక్రమంగా అందించడం లేదని, అధిక వర్షాల వల్ల నష్టపోయినటువంటి పంటలకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని అందువల్ల మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలుకు వచ్చి ఏమి ప్రయోజనమని నాయకులు ప్రశ్నించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతు పక్షమని నిరూపించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న రైతు సంఘం సంఘం జిల్లా నాయకులు ఈరన్న, వీరేష్, భాష, హనుమంతు, నాయకులు ఏలియా, హనుమంతు, మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి గోవిందు కు వినతి పత్రం అందించారు .



పత్తిని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

# మామిడికి ప్రభుత్వ మద్దతు ధర విడుదల

## ఉద్యాన అధికారి వరప్రసాద్ ..

**గంగవరం, అక్టోబర్ 14 :**
మామిడి రైతులకు మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.4 విడుదల చేసిందని ఉద్యాన అధికారి వరప్రసాద్ అన్నారు. గంగవరం మండలంలోని మొత్తం 481 మంది రైతులకు , 6127.3 మెట్రిక్ టన్నులకు 245 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసిందన్నారు. ఆధార్‌కు లింకు అయిన బ్యాంక్ ఖాతాలలో ఈ సబ్సిడీ జమ చేస్తామని ఉద్యాన అధికారి వరప్రసాద్ తెలిపారు.

# మాజీ మునిసిపల్ చైర్మెన్ కొడవలి శివప్రసాద్ దాష్టీకం!

## చిరువ్యాపారి మోహన్‌పై దాడి.. అడ్డొస్తే చంపేస్తా.. దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులు .. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు.. మదనపల్లె పరిసర ప్రాంతాలలో చెలరేగి పోతున్న "భూ" కజ్జాదారులు.. పోలీస్‌స్టేషన్లకు చేరుతున్న పంచాయతీలు..

**మదనపల్లె, అక్టోబరు 14 :**
మదనపల్లె నియోజకవర్గం భూ వివాదాలకు స్థావరంగా మారింది. పట్టణంలోని మూడు పోలీస్ స్టేషన్లు, నలుగురు సీఐలు, డీఎస్పీ కార్యాలయం కలిగి ఉన్నాయి. నిత్యం భూ బాధితులతో నాలుగు సీఐ కార్యాలయాలు, మూడు పోలీస్ స్టేషన్ల వద్ద భూ బాధితులతో కిటకిటలాడుతూ ఉంటాయి. బాధితులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులలో కొందరు పంచాయతీ పెద్దలుగా వ్యవహరిస్తూ.. మరింత ఆజ్యం పోస్తుంటారు. వీటిపై ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడం వలన భూ తగాదాలు, దాడులు చేస్తుకుంటూ రక్తపాతాలయ చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ఓ భూ వివాదంలో చిరు వ్యాపారిపై మాజీ మున్సిపల్ ఛైర్మన్, టిడిపి నాయకుడు కొడవలి శివప్రసాద్ దౌర్జన్యం చేసి, చితక బాదాడు. భూమిలోకి అడుగు పెట్టావంటే చంపుతానని, నీకు దిక్కున్న చోటు చెప్పుకోవాలని బరితెగించి.. బెదరించాడు. ఈ సంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మదనపల్లె పట్టణం, సురభి కాలనీ చెందిన మోహన్ మురళి హంద్రీనీవా కాలువ సమీపంలో 1997లో ఒక రైతు నుంచి 19 కుంటల స్థలాన్ని కొనుగోలు చేశాడు. భూములకు కోట్లాది రూపాయలు విలువ ఉండటంతో.. అయితే ఇటీవల అపొలం పక్కనే మదనపల్లికి చెందిన టిడిపి నాయకుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్ కొంత భూమిని కొనుగోలు చేసి, మోహన్ మురళికి చెందిన భూమిని ఆక్రమించు కోవడానికి ప్రయత్నం చేశాడు. గత 27 సంవత్సరాల కితమే కొనుగోకు చేసి, నా అనుభవంలో ఉన్న భూమి.. తనదంటూ దౌర్జన్యం చేస్తూ.. వారి మనుషులతో దాడులకు పాల్పడుతూ వస్తున్నారని బాధితుడు ఆరోపించారు. ఈ క్రమంలో పలుమార్లు ఘర్షణలు పడ్డారు. తన వద్ద రికార్డులు పక్కాగా ఉన్నప్పటికీ, బ్రిటిష్ కాలం నాటి హద్దులతోనే తను పొలాన్ని కొన్నానని మోహన్ మురళి.. ఎంత చెప్పిన వినిపించు కోడవడం కోలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం మోహన్ మురళి తన పొలంలో పనులు చేసుకుంటుండగా అక్కడి చేరుకున్న శివప్రసాద్ తన డ్రైవర్‌తో కలిసి అతనిపై కర్రలతో దాడిచేసి చితకబాదారు. మరోసారి పొలంలోకి అడుగు పెట్టావంటే చంపేస్తానంటూ తీవ్రంగా చితకబాదాడు. గమనించిన స్థానికులు అడ్డుకొని రక్తగాయాలతో బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు తాలూకా పోలీసులు కేసునమోదు చేసి విచారణ చేస్తున్నారు.



మదనపల్లె పరిసర ప్రాంతం సురభికాలనీలో బాధితుడి భూమి



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు మోహన్

# నకిలీ మద్యం స్కామ్.. వైసీపీ కుట్రదారులే..

## ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతీసేందుకు కుయుక్తులు.. తప్పులు చేసిన వైసీపీ.. కప్పిపుచ్చుకోవడం షరా మామూలే.. కుట్రలను తిప్పికొట్టాలి.. టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ..

**మదనపల్లె, అక్టోబర్ 14 :**
రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం తయారీ కేంద్రాలు, బెల్టు షాపులు నిర్వాహకులపై కూటమి ప్రభుత్వం కొరఢా ఝులుపుతోంది. గత ఐదేళ్ళ మద్యం స్కామ్.. నేడు కూటమి అధికారంలోకి వచ్చాక బయట పడటం వైసీపీ నేతల గుండెలలో రైళ్ళు పరిగెడుతూ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రతిపక్ష అర్హత కూడా లేని వైసీపీ కుట్రలు కుయుక్తులు పన్నుతోంది. ఐదేళ్ళ పాలనలో తప్పులు చేసిన వైసీపీ.. వాటిని కప్పిపుచ్చు కోవడానికి సరికొత్త ఉద్యమానికి తెరలేపుతోంది. వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. వాటిని తిప్పి కొట్టేందుకు కూటమి నాయకులు ఎప్పినుంచో సిద్ధమైయ్యారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె వేంకటేష్ పేర్కొన్నారు. కూటమి ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని, తప్పులు చేసి వాటిని కప్పిపుచ్చుకోవడం ఇలాంటి వ్యాఖ్యలు షరా మామూలేనని టిడిపి నాయకుడు ఆర్.జె.వేంకటేష్ ఆరోపించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు కార్మిక, కర్షక, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. నాటినుంచే తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రజా రంజక పాలన అందిస్తోందన్నారు. అయితే ఇటీవల తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలంలో కల్తీ మద్యం తయారీ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా అందులో ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి పాత్ర ఉందని తెలుసుకున్న పార్టీ అధిష్టానం అతనిని సస్పెండ్ చేసిందన్నారు. ఈ నిర్ణయమే తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు అద్దం పడుతోందన్నారు. ఈ కల్తీ మద్యం తయారీలో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావు వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకే కల్తీ మద్యం తయారీ చేయడం జరిగిందని తన వాంగ్మూలంలో పోలీసులకు తెలిపారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇతర దేశాలలో మద్యం తయారీలో శిక్షణ తీసుకొని ఏకంగా మద్యం స్కామ్‌కు పాల్పడిన ఇదివరకే సిట్ దర్యాప్తు చేస్తోందని గుర్తుచేశారు. ఇంత జరుగుతున్నా, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీమంత్రులు అధికార యావతో ఇంకా చెలరేగి పోతున్నారని, రానున్న స్థానికసంస్థలు, పంచాయతీ ఎన్నికలలో ప్రజల ఓటు బ్యాంకు కోసం, తమ ఆధిపత్యం కోసం వైసీపీ తహతహ లాడుతోందన్నారు. గతంలో వైసిపి నాయకులు అవినీతి, అక్రమాలకు అలవాటు పడిపోయి, ఆ వాసనలు ఇంకా పోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో అనేక కుట్రలు చేసిన వైసీపీ కక్ష్య పూరితంగా.. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై రుద్దిన విషయాలను ఆయన గుర్తుచేశారు. పులివెందులలో వివేకా హత్య కేసు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై మోపడం, కోనసీమలో కులాల మధ్య చిచ్చు పెట్టడం, కోడికత్తి డ్రామా, గులకరాయి దాడి, అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టడం వంటి కార్యక్రమాలను వైసీపీ చేసి వాటిని టిడిపిపై మోపిందన్నారు. 2019 నుండి 2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ సర్వనాశనం చేసిందన్నారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు. అనంతరం టిడిపి రాజంపేట మైనార్టీ అధికార ప్రతినిధి అన్వర్ బాషా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తన విధానాలతో ఏపీని భ్రష్టు పట్టిస్తే, సీఎం చంద్రబాబు నాయుడు.. ముందుచూపుతో రాష్ట్ర పరిస్థితులను చక్కదిద్దుతూ వస్తున్నారన్నారు. తప్పు చేసిన వారిని కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ వదిలిపెట్టదన్నారు. గతంలో అవినీతికి పాల్పడిన తప్పులు చేసిన అధికారులను, ప్రజా ప్రతినిధులపై మంత్రి నారా లోకేష్ బాబు రూపొందించిన రెడ్‌బుక్ ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని, లేనిపక్షంలో తగిన రీతిలో బుద్ధిచెబుతామని వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు గండికోట గణేష్ బాబు, గ్రామకమిటీ అధ్యక్షుడు బి.మల్లికార్జున, షేక్ ఇమామ్ సాబ్, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, విద్యాసాగర్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్

# సి.పి.ఆర్‌పై అవగాహన

**అమరాపురం, అక్టోబర్ 14:**
అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల అమరాపురం డా. అనురాధ కార్డియో పుల్మోనరీ రెస్యూసిటేషన్ టెక్నిక్ ఎలా చేస్తారు, ఏ సందర్భం లో చేయుదురో కళాశాల విద్యార్థుల కు తెలియ చేయడం జరిగింది. మనిషి ఏదైనా ప్రమాదానికి లేదా స్ట్రోక్ కు గురైన అచేతనంగా ఉన్నపుడు వైద్యుని వద్దకు వెళ్లేలోపు పేషెంట్ ను రక్షించే పద్ధతినే సి. ఆర్. పి. టెక్నిక్ అంటారు. మొదట మనిషి గాలి అనగా ఊపిరి పిలుస్తున్నది గమనించాలి, పేషెంట్ ను ఇరువైపుల భుజాలను తట్టి లేపాలి,108 కి కాల్ చేసి వైద్యులకు తెలియచేయాలి స్పృహ రానప్పుడు వెంటనే కార్డియో పుల్మోనరీ రెస్యూసిటేషన్ చేయడం మొదలు పెట్టాలి నిమిషానికి 100 నుంచి 120 సార్లు చేసి పేషెంట్ నీ రక్షించడం లో మనవంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేసి డెమో చేసి చూపించడం జరిగింది ఇందు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ నాయక్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ఆయుర్వేద వైద్యాధికారిణి అనురాధ


పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

# కేజీబీవీ విద్యార్థినులకు వైద్య పరీక్షలు

**ముదిగుబ్బ, అక్టోబర్ 14:**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర (పీహెచ్సీ) సిబ్బంది సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు వైద్యసేవలందించి రక్త నమూనాలు సేకరించారు. హెమోగ్లోబిన్ (హెచ్‌బీ) పరీక్షలు నిర్వహించారు. రక్తం తక్కువగా ఉన్న బాలికలకు ఐరన్ ఉన్న ఆహార పదార్థాల ప్రాధాన్యత గూర్చి వివరించారు. బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాల్యవివాహాల తో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. సిపిఆర్ విధానం ప్రాక్టికల్‌గా చేసి చూపించి వివరించారు. హ్యాండ్‌వాష్ పద్ధతులు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై సూచనలు తెలియపరిచారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధుల కారణాలు, నివారణ చర్యలపై చైతన్యం కల్పించారు. అనంతరం పాఠశాలలోని వంటగది, ఆహార నాణ్యత, క్లాస్‌రూమ్‌లు, స్టోర్ గది, బాత్రూంలు, తాగునీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతమ్మ, సూపర్వైజర్ ప్రభావతమ్మ, ఎంఎల్హెచ్‌పి స్వర్ణలత, ఎంపిహెచ్ఎలు గిరిజా లక్ష్మి, సనావుల్లా, ఆశా వర్కర్లు రమణమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.


కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం అధ్యాపకులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది


కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

# ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

## పంచాయతీ కార్యదర్శి రంగనాథ్..

**అగళి,అక్టోబర్ 14:**
కుటుంబంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించాలని కాలనీ వాసులకు పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ తెలిపారు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు,ఈ సందర్భంగా ఈఓఆర్డి పద్మ,పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప ఆధ్వర్యంలో కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేశారు,అదేవిధంగా అగళి గ్రామపంచాయతీలో అన్ని మురికి వాడలను కూడా శుభ్రం చేస్తున్నట్లు వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు,


మురికివాడలను శుభ్రం చేయిస్తున్న పంచాయతీ అధికారులు

# ప్రతిభ అవార్డు దక్కించుకున్న విద్యార్థిని తనుశ్రీకి సన్మానం

**అమరాపురం, అక్టోబర్ 14:**
అమరాపురం శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థి తనుశ్రీ వారి తల్లిదండ్రులు శోభ తిప్పేస్వామి పాఠశాలలో ఏవో తిప్పేస్వామి, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. హైదరాబాద్ జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో అమరాపురం శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని తనుశ్రీ ప్రతిభ కనబరచినది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నుంచి అవార్డు షీల్డ్ ను ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తనుశ్రీ ని ఘనంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ తనుశ్రీని ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


తనుశ్రీ తల్లితండ్రులకు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు


సమావేశంలో మాట్లాడుతున్న ఏవో తిప్పేస్వామి


ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతున్న దృశ్యం

# సీఎం, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

## వెలుగు ఆనిమీటర్ల హర్షం ..

**అమరాపురం, అక్టోబర్ 14.**
మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం ఆవరణలో మండలంలోని గ్రామైక్య సంఘాల వి.వో. ఆనిమేటర్లు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ , మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, మండల ఆనిమేటర్ల యూనియన్ అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి గౌరమ్మ తదితరులు మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఆనిమేటర్ల సమస్యలను పరిష్కరించడం హర్షించదగ్గ భవిష్యత్తులో కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆనిమేటర్లు సంఘం నాయకులు పద్మ ,నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం 3 సంవత్సరాల కాల పరిమితి జీవో రద్దు చేయడంతో పాటు ఆనిమేటర్లు సమస్యలను పరిష్కారానికి కృషి చేయడంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిల చిత్రపటాలకు పాలాభిషేకం తో పాటు కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , వెలుగు ఏపీఎం ముత్యాలప్ప,సిబ్బంది మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మండల్ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి


నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ ఐకెపి సిబ్బంది సి.సి.కు స్వీట్ తినిపిస్తున్న దృశ్యం. మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి వీరికి సన్మానం చేస్తున్న దృశ్యం

# యానిమేటర్ స్వాహాపై పూర్తిస్థాయిలో విచారణ

## స్వాహా చేసిన మొత్తాన్ని రికవరీ చేయిస్తాం.. డి.ఆర్.డి.ఎ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అరుణకుమారి ..

**రొళ్ల, అక్టోబర్ 14 :**
గిద్దబొమ్మనహల్లి గ్రామంలోని మహిళా సంఘం సభ్యులు రుణాలను యానిమేటర్ స్వాహా చేసిన పైసాను రికవరీ చేయిస్తామని డి.ఆర్.డి.ఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అరుణకుమారి తెలిపారు. మండలంలోని జి.బి హళ్లి గ్రామంలో మంగళవారం ఆమె సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.రుణాల రికవరీ బ్యాంక్ సిఐఎఫ్ శ్రీనిధి ఉన్నతి రుణాల వివరాలను పరిశీలించారు.యానిమేటర్ తిమ్మరాజును విచారణ చేపట్టి జె.కె మారుతి సంఘం నుండి 2.50లక్షలు వాడుకున్నట్లు అంగీకారించారు. వారం లోపు నగదు చెల్లించాలని డీపీఎం ఆదేశించారు.మిగిలిన సంఘాల లావాదేవీలను పూర్తిస్థాయిలో వారం రోజుల్లో పరిశీలించి ఎంత మొత్తం యానిమేటర్ స్వాహా చేసారో గుర్తించి రికవరీ చేస్తామని తెలిపారు.జె కె మారుతీ, ధనలక్ష్మి మహిళా సంఘాల్లో యానిమేటర్ తమ పేరిట రుణాలు తీసుకొని రికవరీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాడని సభ్యులు సోమవారం తహసీల్దార్ కు పోలీస్ లకు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పీడీ ఆదేశాల మేరకు మంగళవారం సదరు గ్రామంలో మహిళా సంఘ సభ్యులతో విచారణ చేపట్టారు.. బ్యాంకు సాఫ్ట్వేర్ అప్డేట్ కారణంగా స్టేట్మెంట్ లు రావడం లేదని రెండు రోజుల్లో స్టేట్మెంట్ లు తీసుకొని ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి లోతుగా విచారణ చేస్తామన్నారు.ఈ వివరాలను పిడికి నివేదిస్తున్నట్లు తెలిపారు.వీరి వెంట ఏపిఎం నాగరాజు,కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ సీసీలు రేణుక భీమరాజు,రంగప్ప,రంగనాథ్,అకౌంటెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న డిపిఎం అరుణకుమారి


సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్న డిపిఎం అరుణకుమారి

# అనుమతులు లేని స్కూల్‌లో అడ్మిషన్లు

## విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం .. ఫోనెక్స్ గ్లోబల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి.. కలెక్టర్‌ను కోరిన విద్యార్థి సంఘాల నేతలు..

**బత్తలపల్లి, అక్టోబర్ 14:**
బత్తలపల్లిలోని ఫోనెక్స్ గ్లోబల్ స్కూల్‌లో చదువుతున్న వందలాది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఐదు నెలలుగా నడుస్తున్న ఈ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు కలెక్టర్‌ను ఆశ్రయించారు. పాఠశాల గుర్తింపు లేకుండా, యూడీఐఎస్ఈ సౌకర్యం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మాయమాటలతో మోసం చేసి అడ్మిషన్లు చేశారని విద్యార్థి సంఘాల నేతలు పోతలయ్య, మంజుల నరేంద్రలు కలెక్టర్‌కు తెలిపారు. యూడీఐఎస్ఈ కొరకు రాజమహేంద్రవరం పాఠశాలల వివరాలు నమోదు చేయడం విద్యార్థులను అన్యాయానికి గురిచేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం కలెక్టర్ స్పందించి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వారితో పాటు జయవర్ధన్, నవీన్,వేణుగోపాల్ తదితరులు ఉన్నారు


ఫోనిక్స్ గ్లోబల్ స్కూల్ పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

# పొజిషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోండి

## తహసీల్దార్ సుబ్బారావు.

**అగళి, అక్టోబర్14:**
ఇళ్ళు లేని పేదలకు ప్రభుత్వం సొంతింటి కల సాకారం చేసుకొనే దానిలో భాగంగా అనుభవంలో ఉన్న స్వంత స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తహసీల్దార్ సుబ్బారావు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాల్లో కూడా ప్రభుత్వ ఇల్లు నిర్మించుకునేందుకు తమ ఆధీనంలో ఉన్న స్వంత స్థలం కు పొజిషన్ సర్టిపికెట్ కోసం మీ సేవా కేంద్రంలో కాని సచివాలయాలలో కాని దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అర్హులైన వారికి ప్రభుత్వ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.కావున తమ ఆధీనంలో ఉన్న స్థలంనకు సంబందించిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో స్థలంనుసందర్శించి అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయనున్నట్లు అయన వెల్లడించారు.కావున మండలంలోని ప్రజలు ఈ సదవకాశంను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని తెలిపారు.




మరవ పారుతున్న కొండారెడ్డి చెరువు

# మరవ పారిన కొండారెడ్డి చెరువు

## కొత్త చెరువు వైపు కృష్ణాజలాల పరుగు..

**తలుపుల, అక్టోబర్ 14:**
మండలం లోని కొండారెడ్డి చెరువు సోమవారం రాత్రి కృష్ణా నది నీటితో నిండి నది. రాత్రి ఒంటిగంట పైన చెరువు మరవ పారింది. మంగళవారం ఉదయం నీరు తలుపుల సమీపానికి వచ్చాయి. విషయం తెలుసుకున్న స్థానికులు నిగ్గిడి వంక వద్దకు వెళ్లి తిలకించారు. అలాగే నిగ్గిడి వంక నుండి వచ్చిన కృష్ణా నది నీరు వడివడిగా పెద్దవంకలో కలిసి సింగనపల్లి సమీపం లోని పెద్దన్నవారిపల్లి కొత్తచెరువు వైపు సాగిపో తున్నాయి. దీంతో అప్రాంత రైతులలో ఆనందం వ్యక్తం అవుతోంది. కదిరి ఎం ఎల్ ఎ కందికుంట వెంకటప్రసాద్ చొరవతోనే కృష్ణా నది నీరు చెరువులకు చేరుతున్నాయని ఆయనకు రుణపడి ఉంటామని పలువురు తెలిపారు. అసలు హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా నది నీరు మండలం లో పారుతాయని తాము ఊహించనేలేదని పలువురు. రైతులు తెలిపారు. వందల కి.మీ. దూరం లోని కృష్ణా నది నీరు తమ చెరువుల కు వస్తాయని కలలో కూడా అనుకోలేదన్నారు. కొత్తచెరువు నిండి తర్వాత పులి గుండ్లపల్లి చెరువు ను కృష్ణా నది నీటితో నింపాలని అప్రాంత వాసులు కోరుతున్నారు.



కొత్త చెరువు వైపు పరుగుపెడుతున్న కృష్ణా జలాలు

# డిసెంబర్‌లోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

## ఎమ్మెల్యే సునీత..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 14:**
వచ్చే డిసెంబర్‌లోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పంచాయతీ రాజ్ శాఖ అధికారుల్ని ఆదేశించారు. రాప్తాడు నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ ఈఈలు, డిఈలు, ఏఈలతో ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, గ్రామ సచివాలయాల నిర్మాణాల గురించి చర్చించారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో ప్రస్తుతం పనులు జరుగుతుండగా.. వాటి పురోగతి గురించి ఆరా తీశారు.

# అన్ని ఉద్యోగాలు వేరు నటన వేరు



అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరని టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ ఇచ్చారు.ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరు. షూటింగ్ లో విరామ సమయంలో కూడా అందరి కళ్లు నటీనటుల పైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు' అని కాజోల్ తెలిపారు.

# ఓటీటీలోకి ఓజీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.

# చిరుతతో జతకట్టేందుకు సిద్ధమవుతున్న వెంకటేష్



టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.

# సినిమాల్లో వీఎఫ్ఎక్స్ కీలక భూమిక



ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే.


టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.

# మిత్రమండలి కుటుంబకథా చిత్రం




ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు.చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే, నేను పరుగెడుతూనే ఉంటా. పరుగెత్తడంలోనే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం' అన్నారు.

# థమకు పోటీగా ఏక్ దీవానేకి దివానియత్




మడాక్ హారర్ కామెడీ యూనివర్శ్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్యా ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మీక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.